

# దేశ నయం

పాతూరి పోతయ్యాశర్మ

లక్ష్మమ్మ వెక్కి వెక్కి ఏడుస్తోంది, తన కిచ్చిన సర్వెంట్ గదిలో పడుకొని. అరబ్ షేక్ కొరడాతో కొట్టిన దెబ్బలకు ఒళ్లంతా వాతలు తేలాయి.

ఎక్కడో కడప జిల్లాలో పుట్టి, తుమ్మలపల్లి మద్దిలేటిని పెళ్లి చేసుకున్న తను కువైట్‌లో పనిచేసి నాల్గురాళ్లు సంపాదించి ఊళ్లో భూమి కొనుక్కొని బంగారంలా బతకాలని వచ్చింది. వచ్చి ఆరేళ్ల యింది. నెల నెలా జీతంతో పాటు కొరడా దెబ్బలు దక్కుతుంటాయి లక్ష్మమ్మకి. ఏ చిన్న తప్పు చేసినా సహించలేని మూర్ఖుడు ఈ అరబ్ షేక్. ఏం చేస్తుంది పాపం దేశం కాని దేశం వచ్చింది.

కడప జిల్లాలో అందరూ దుబాయ్ వెళ్లి లక్షలకి లక్షలు సంపాదిస్తున్నారంటే ఆశపడి వచ్చింది. తన లాంటి చదువు రాని వాళ్లకి ఏ వుద్యోగం వస్తుంది. ఇంటిపని, పాచిపని చెయ్యడం, పిల్లల్ని ఆడించడం తప్ప...

అందుకే ఆ బ్రోకర్ గాడు చెప్పినప్పుడు సరే అంది. నెలకు మూడు వేల జీతం అని చెప్పాడే కానీ... అరబ్ షేక్‌కి కోపం వస్తే సర్వెంట్ రూంలో పడేసి వాడూ, వాడి భార్య కలిసి కనీసం రోజుకి పది కొరడా దెబ్బలు కొడతారని చెప్పలేదు. ఎలాగోలా సహిస్తూ వస్తోంది. ఒళ్లంతా పులిసిపోయింది. అలసి సొలసి మగత నిద్ర లోకి జారుకొంది.

***

మద్దిలేటి, లక్ష్మమ్మని పెళ్లి చేసుకొని కాపరానికి తీసుకొచ్చాడు. ఇద్దరూ కష్టపడి పనిచేసే రైతు కూలీలే. రాయలసీమలో రైతులకు,కూలీలకు వానలు కురిస్తే పండగే..

అక్కడ అర్ధాకలితో అలమటించే ప్రతి మగవాడు అర్ధాంగికి ఏ నగలు చేయిస్తాడు.

నగలకి బదులుగా పగలంతా పొలంలో కాయ కష్టం చేయగా, అరచేతికి పడిన పుళ్లే ఆ నవవధువుకి నగల గుర్తుగా మిగిలిపోయాయి.

అయినా లక్ష్మమ్మకి భర్తంటే ఎనలేని ప్రేమ. వారి ప్రేమ తరిగిపోకూడదని కాబోలు వారికి పిల్లల్ని ఇవ్వలేదు దేముడు. ఇలా ఏళ్లు గడిచిపోతున్నాయి.

కాయకష్టం చేసుకొని వారు బ్రతుకుతున్నారు.

కాలం ఒకే రీతిగా వుండదుగా...

ఓనాడు ఓబులేశు, తనపెళ్లాం సీతాల్ని తీసుకొని బనగానపల్లి నుండి వచ్చాడు. వచ్చేవాడు ఊరికే రాకుండా పెళ్లాం సీతాలు ఒంటినిండా బంగారం నగలు దిగేసి తీసుకొచ్చాడు.

నేరేడు పండులా నల్లగా నిగనిగలాడే సీతాలు ఒంటి మీద బంగారు నగలు తమ వయ్యారాలన్నీ మరింత అందంగా ప్రదర్శిస్తున్నాయి.

''సీతాలు ఇట్రావే'' అని పిలిచాడు ఓబులేశు.

''ఏంటి అన్నట్లు'' కళ్లెత్తి చూసింది.

''అక్కడ మా అన్న మద్దిలేటి, మీ అక్క లక్ష్మమ్మ వున్నారు. వెళ్లి వాళ్ల కాళ్లకి మొక్కు' అన్నాడు.

'సరే...అని తలూపి మద్దిలేటి కాళ్లకు మొక్కింది. ఆ తర్వాత లక్ష్మమ్మ కాళ్లకు మొక్కింది. ఆ సమయంలో సీతాలు మెళ్లోంచి ఓ బంగారు గొలుసు జారి లక్ష్మమ్మ కాళ్లపై పడింది.

లక్ష్మమ్మ ఆ బంగారు గొలుసును భక్తి భావంతో రెండు చేతులతో తీసుకొని కళ్లకద్దుకుంది. దాన్ని తెరిపార చూసింది. జెర్రిగొడ్డులాగా చాలా బరువుగా వుంది. గొడ్లపాకలో దూడలకు వేసే పలుపు తాడులా వుంది. శుభప్రదమైన పసుపు పచ్చని చేమంతి పూల రంగులో మెరిసిపోతోంది. తన చేతులతోనే ఆ బంగారు గొలుసును సీతాలు మెళ్ళో వేసింది.

''ఎక్కడ చేయించావే'' అంది లక్ష్మమ్మ.

''మీ బావనే అడుగు'' అంది సీతాలు ముసిముసిగా

''బావెందుకు చెపుతాడు నువ్వే చెప్పు''

''దుబాయ్ నుంచి తెచ్చాడు. అక్కడన్నీ బంగారు నగల అంగళ్లేనంట''

''ఆ...'' అని ఆశ్చర్యంగా ''డబ్బులుండాలేకానీ ఇక్కడ కూడా కొనుక్కోవచ్చు..'' అంది లక్ష్మమ్మ.

''ఆ డబ్బు కోసమేగా మా ఆయన్ని దుబాయ్‌కి పంపించాము''

లక్ష్మమ్మ మౌనంగా వుంది.

''మీ ఆయన్ని కూడా పంపించకూడదా దుబాయ్‌కి. ఇలాంటి నగలెన్నో చేయించుకోవచ్చు''

''ఎట్లావెళ్లాలో మాకు తెలియదుగా''

''అవన్నీ మీ బావ చూసుకుంటాడులే''

''ఆ... మా రెడ్డప్ప వున్నాడుగా వాడికి డబ్బిస్తే ఒక్క నెలరోజుల్లో దుబాయ్ పంపించేస్తాడు. అన్నాడు'' అప్పుడే అక్కడకు వచ్చిన ఓబులేశు.

ఇలా మొదలైన దుబాయ్ ప్రయాణం కథలో మద్దిలేటికి దుబాయ్ వీసా రాలేదు. ఎప్పట్నుంచో పైసాపైసా కూడబెట్టి దాచుకున్న పదివేల రూపాయలు రెడ్డప్ప కిచ్చారు. రెడ్డప్ప ఆ పైసల్ని బ్రోకర్ కిచ్చాడు. ఆ బ్రోకర్ నెలరోజులు తిప్పుకొని చల్లగా ఓ మాట చెప్పాడు మద్దిలేటితో.

''దుబాయ్‌లో పనిచేయడానికి మగాళ్లకి వీసాలు ఇవ్వడం లేదు'' అన్నాడు బ్రోకర్.

''ఆ...'' ఆశ్చర్యపోయాడు మద్దిలేటి

''అవును''

''మరి మా పదివేల మాటేంటి''

''అవి-కర్సయ్యిపోయాయి'' అన్నాడు బ్రోకర్. అదంతా మామూలే అన్నట్టుగా

''మాకేంటి దిక్కు''

''ఏం లేదు కువైట్‌లో ఆడాళ్లని ఇంట్లో పనిమనుషులుగా తీసుకొంటున్నారు. మీ కిష్టమైతే మీ ఆడాళ్లని ఉద్యోగానికి పంపు''

''సరే...'' అని తలూపి ఇంటికొచ్చి భార్య లక్ష్మమ్మకీ విషయం చెప్పాడు మద్దిలేటి.

''నేవెడతా...నువ్వేం బెంగపడమాకు'' అని లక్ష్మమ్మ అన్నదే కానీ కడుపు లోంచి పొంగు కొచ్చిన దుఃఖాన్ని ఆపుకోలేక చీర చెంగుతో ముఖం దాచుకొని వెక్కి వెక్కి ఏడ్చింది.

మద్దిలేటికి చెప్పలేని దిగులు ఆవహించింది.


తిని, తినక, ఇద్దరూ కష్టపడి దాచుకున్న పదివేల రూపాయలు పోగొట్టుకోలేక మనసుని స్తిమితం చేసుకొని మద్దిలేటి లక్ష్మమ్మని అరబ్ దేశమైన కువైట్‌కి పంపించాడు.

***

''దుబాయ్‌లో పనిచేయడానికి మగాళ్లకి వీసాలు ఇవ్వడం లేదు'' అన్నాడు బ్రోకర్.
''ఆ...'' ఆశ్చర్యపోయాడు మద్దిలేటి
''అవును''
''మరి మా పదివేల మాటేంటి''
''అవి – కర్సయ్యి పోయాయి'' అన్నాడు బ్రోకర్. అదంతా మామూలే అన్నట్టుగా
''మాకేంటి దిక్కు''
''ఏం లేదు కువైట్‌లో ఆడాళ్లని ఇంట్లో పనిమనుషులుగా తీసుకొంటున్నారు. మీ కిష్టమైతే మీ ఆడాళ్లని ఉద్యోగానికి పంపు''
''సరే...'' అని తలూపి ఇంటికొచ్చి భార్య లక్ష్మమ్మకీ విషయం చెప్పాడు మద్దిలేటి.

రాయలసీమలో ఎప్పటిలాగే వరుసగా ఆరు సంవత్సరాలుగా వానలు కురవడం లేదు.

మద్దిలేటికి కూలీకి వెళదామంటే కూలీకి పిలిచే వారు లేరు. తన గుడిసెలో వుంటూ ఏదో ఇంత




ఉడకేసుకు తింటున్నాడు.

పాపం లక్ష్మమ్మ కువైట్‌లో ఎన్ని కష్టాలు పడుతున్నా భర్త కోసం ప్రతినెలా వెయ్యి రూపాయలు పంపిస్తోంది. తను వెళ్లి ఆరేళ్లయినా కడపకు రాలేదు. ఎందుకంటే అక్కడామె పాస్‌పోర్టు తదితర పత్రాలన్నీ లాగేసుకున్నాడు ఆ అరబ్ షేకు, అతని భార్య.

అభిమానం గల మద్దిలేటిని, ఊళ్లోవాళ్లంతా ''ఆడదాన్ని దుబాయ్‌పంపించి ఇక్కడ వీడు దాని సంపాదన మీద బతుకుతున్నాడు'' అని చాలా సార్లు వ్యంగ్యంగా అన్నా, ఈసడింపుగా మాట్లాడుతున్నా, అతనేం పట్టించుకోలేదు.

ఎందుకంటే లక్ష్మమ్మ ప్రతి పైసాని జాగర్తచేయమని లక్ష్మమ్మ బావ ఓబులేశుకిచ్చాడు. తను కోరిందల్లా ఆ పైసలతో రెండెకరాల భూమి కొని పెట్టమని. అంతే. దానికి ఓబులేశు సరే అన్నాడు.

ఆరునెల్ల క్రితం ఓబులేసు వచ్చి ''అన్నా ఈ భూమి నీదే. ఇందులో నువ్వు సేద్యం చేసుకో... పంటలు పండించుకో''అన్నాడు. తన పనైపోయినట్లుగా.

''భూమి తాలుకూ పత్రాలు ఎప్పుడిస్తావన్నా'' అని అడిగాడు మద్దిలేటి.

''నేనే వుండగా నీకెందుకు కాగితాలు పత్రాలు'' అన్నాడు భరోసాగా ఓబులేశు.

''ఒకవేళ పత్రాలు నీకిచ్చినా ఎక్కడ దాచుకుంటావు? ఎవరికిస్తావు?'' అన్నాడు ఓబులేశు. పైపెచ్చు

''అవును'' అన్నట్లుగా తలకాయ వూపాడు మద్దిలేటి.

***

మిట్ట మధ్యాహ్నం వేళ నడినెత్తిన సూర్యుడున్నాడు. మద్దిలేటి తనకు ఓబులేశు ఇచ్చిన పొలంలో మట్టిగడ్డలు గునపంతో పెళ్లగిస్తున్నాడు.

''ఎప్పుడైనా వాన రాకపోతుందా?''

''పదును చేసుకున్న ఈ భూమిలో నాలుగు గింజలు జల్లి పంటపండించుకోనా'' అన్న ఆశ అతనిలో గాఢంగా వుంది.

ఎన్నో కష్టాలకోర్చి లక్ష్మమ్మ తిరిగి వస్తే ఈ పచ్చని పొలంలో ఆనందంగా తిరగదా అని కలలు కంటున్నాడు ఓబులేశు.

సరిగ్గా ఆ సమయంలో వానలుపడే ఉరుము లురాలేదు కానీపెద్ద చప్పుడు చేసుకుంటూ గవర్నమెంటు జీపు వచ్చి ఆగింది.

అందులోంచి నలుగురు దిగి, మద్దిలేటి దగ్గరకు వచ్చారు.

''ఈ భూమి నీదేనా?'' అని అడిగారు ఆ నలుగురిలో ఒకరు.

అవునయ్యా

ఏం చేస్తున్నావు?

సేద్యం

ఎన్నెకరాలు?

రెండెకరాలు. అని కొంచెంసేపాగి, బనగానపల్లి నుంచి మా ఓబులేశు పంపించాడా సారు అని మద్దిలేటి అడిగాడు.

... ఎవరు? అన్నట్లు చూశారు వాళ్లు.

ఇది నేను కొన్నాను. ఓబులేశు దగ్గర రెండెకరాలు.

కాగితాలున్నాయా?

ఇంకా ఇవ్వలేదు సారు..

ఆ నలుగురు ఇంకేం మాట్లాడకుండా ఏం సమాధానం ఇవ్వకుండా వుంటే, మద్దిలేటి తనే మళ్లీ అడిగాడు. భూమి కొలతలు కొలిచేందుకు వచ్చారా సారూ''

''అవును'' అన్నాడో పెద్దాయన

ఆ పెద్దాయన మిగిలిన ముగ్గురూ కలిసి మద్దిలేటి భూమిని కొలిచి కొలతలు తీసుకొన్నారు.

ఎండ బాగా దంచేస్తుంటే మద్దిలేటిని అడిగి మంచినీళ్లు తెప్పించుకొని తాగారు. వాళ్ల జీపులో ఇంజన్‌లో కావలసినన్ని నీళ్లు పోయించుకున్నారు.

వాళ్లంతా జీపు ఎక్కి వెళ్లబోతున్న సమయంలో మద్దిలేటి దగ్గరకు ఆ పెద్దాయనవచ్చి ''నీ భూమిలో యురేనియం వుంది'' అన్నాడు.

''అయితేపంటలు బాగాపండతాయా సారూ''

''కాదు..దీన్ని గవర్నమెంటు తీసుకుంటుంది. నీ దగ్గర భూమి కాగితాలుంటే నీకు కాంపెన్సేషన్ వస్తుంది. నీకు వుద్యోగం ఇస్తాం.

''అవి ఇప్పుడు నాదగ్గర లేవుగా'' అమాయకంగా

''అందుకే ముందుగా చెపుతున్నాం. జాగర్త చేసుకుంటావని''అనేసి ఆ పెద్దాయన జీపులో ఎక్కగానే జీపు రయ్యిమని వెళ్లిపోయింది.

మద్దిలేటికి కళ్లు బైర్లు కమ్మాయి. రయ్యిన వేగంగా పోతున్న జీపుకి కట్టేసి తన కాళ్ల కింద వున్న తన భూమిని కూడా వాళ్లు బరబర లాక్కెడుతున్నట్లనిపించింది. మిట్ట మధ్యాహ్నం ఎండలో ఆ పొలంలోనే కళ్లు తిరిగిపడి పోయాడు మద్దిలేటి.

***

యురేనియం కంపెనీ వాళ్లు ప్రజామీటింగ్ పెడ్తున్నారంటూ డప్పు వేయించారు.

తుమ్మలపల్లి గ్రామస్థులంతా వెడుతుంటే వాళ్ల వెంట మద్దిలేటి కూడా ఒంట్లో బాగాలేక పోయినా వారితో కలిసి వెళ్లాడు. చాలా నీరసంగా వున్నాడు. అన్నం తిని ఎన్నాళ్లయ్యిందో దాహం వేస్తోంది.

చుట్టు పక్కల ఊళ్ల జనం అంతా తండోపతండాలుగా తరలి వచ్చారు.

మీటింగ్ వేదిక మీద మద్దిలేటి పొలంలో వున్నప్పుడు వచ్చిన నలుగురుసార్లు వున్నారు. వాళ్లని మద్దిలేటి గుర్తుపట్టాడు. వాళ్ల టేబుళ్ల మీద నీళ్ల సీసాలు నింపి వున్నాయి.

ఒకప్పుడు తనపొలంలో అడిగి మంచినీళ్లు తాగారు వీళ్లు. తనకి దాహం వేస్తోంది. వాళ్ల దగ్గరున్న సీసాల్లోంచి కాసిని మంచినీళ్లు తనుకు పోస్తారా అనుకున్నాడు మద్దిలేటి.

వాళ్ల పక్కనే రెడ్డప్ప కూచుని వున్నాడు. రెడ్డప్పని చూడగానే ప్రాణం లేచి వచ్చింది మద్దిలేటికి.



**రక్తం కారగా కారగా అపస్మారక స్థితికి చేరేముందు ''లక్ష్మమ్మ నీకు అన్యాయం చేశానమ్మా'' అంటూ దిక్కులు పిక్కటిల్లేలాగా గట్టిగా అరవాలని అనుకున్నాడు మద్దిలేటి. కానీ అశక్తతచేత. ఆ మాటలు అతని గొంతు నుండి బయటకు రాకముందే స్పృహకోల్పోయాడు. ఎదురుగా మంచినీళ్లసీసాలున్నా అతని నోట్లో నాలుగు చుక్కల నీళ్లు పోయాలని ఎవరూ అనుకోవడం లేదు.**

ఒక్కసారి రెడ్డప్ప దగ్గరకెళ్లి తన గోడు చెప్పుకుందామనుకున్నాడు. తన భార్య యోగక్షేమాలు, బాగోగులు అడిగి తెలుసుకుందామనుకున్నాడు.

అందుకోసమే వేదిక దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నాడు.

మద్దిలేటి లాగానే చాలామంది వేదిక దగ్గరకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

అరుస్తున్నారు. ఒకటే తొక్కిసలాట. ఒకళ్లనొకళ్లు తోసుకుంటున్నారు. సభ రసాభాస అయింది. మంది అదుపు తప్పారు.

సభకు వచ్చిన ప్రజల్నితిరిగి అదుపులో పెట్టడంలో కార్యనిర్వాహక యంత్రాంగం విఫలమయింది. దాంతో పోలీసులు లాఠీఛార్జిచేశారు. అమాయకుడైన మద్దిలేటికి తలకు గాయం అయింది. రక్తం భాగా కారుతోంది. అమాయక ప్రజల రక్తపుటేరుల్లో పైరవీకారులుకాగితపు పడవలు వేసి ఆడుకొంటున్నారు. చేతికి రక్తం అంటకుండా.

వాళ్లు ''యూరేనియం ప్రాజెక్టు సాధించి తీరతాం'' అని మైకులో గట్టిగా ప్రతిజ్ఞ చేశారు.

అంతా గందరగోళంగా వుంది. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్న వాళ్లని పట్టించుకునే నాధుగడేలేడు.

రక్తం కారగా కారగా అపస్మారక స్థితికి చేరే ముందు ''లక్ష్మమ్మ నీకు అన్యాయం చేశానమ్మా'' అంటూ దిక్కులు పిక్కటిల్లేలాగా గట్టిగా అరవాలని అనుకున్నాడు మద్దిలేటి. కానీ అశక్తతచేత. ఆ మాటలు అతని గొంతు నుండి బయటకు రాకముందే స్పృహకోల్పోయాడు. ఎదురుగా మంచినీళ్లసీసాలున్నా అతని నోట్లో నాలుగు చుక్కల నీళ్లు పోయాలని ఎవరూ అనుకోవడం లేదు.

పడమటి దిక్కంతా అతని రక్తంతో ఎర్రబారింది.

ఎర్రబారిన ఆకాశంలో సూర్యాస్తమయం అయింది.

★

## మనమీదేనట్రోయ్...

సరసి..

